# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

నిర్మల్ టౌన్, నవంబర్ 15 : నిర్మల్ అసెంబ్లీ స్థానానికి ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరించగా, 18 మంది అభ్యర్థులు 34 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 13న నామినేషన్ల పరిశీలన సందర్భంగా నలుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించగా, 14 మంది మిగిలారు. బుధవారం నిర్మల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రత్నా కల్యాణి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా ముసుగు సతీశ్‌రెడ్డి ఒక్కరే నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. మొత్తం 13 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఎస్పీ అభ్యర్థిగా జగన్‌మోహన్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీహరి రావు ఉన్నారు. బీఎంపీ అభ్యర్థిగా గొర్రె లింగన్న, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా స్వదేశి పరికిపండ్ల, అలియాన్ ఆఫ్ డెమోక్రసీ రిఫార్మ్ పార్టీ అభ్యర్థిగా మంతెన ఇంద్రకరణ్‌రెడ్డి, ధర్మసామాన్ పార్టీ అభ్యర్థిగా రామగిరి రవీందర్, స్వతంత్ర్య అభ్యర్థులుగా కాజా మోహినొద్దీన్, దేవుళ్ల రాజు, బర్కుంట రాజేందర్, మద్దికుంట మల్లేశ్ పోటీలో ఉన్నారు. ఇదిలా ఉండగా, పార్టీల వారీగా అభ్యర్థులకు వారివారి గుర్తులు ఉండగా, మిగతా వారికి ఎన్నికల నియమావళికి అనుగుణంగా గుర్తులు కేటాయించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

### బోథ్‌లో 10 మంది..

బోథ్, నవంబర్ 15 : బోథ్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 10 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 12 మంది నామినేషన్లు దాఖలు చేయగా, ఇద్దరు ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. వన్నెల అశోక్, జాదవ్ గోపాల్ తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ తరపున జాదవ్ అనిల్, కాంగ్రెస్ తరపున ఆడె గజేందర్, బీఎస్పీ తరపున మెస్రం జంగుబాపు, బీ జేపీ తరపున సోయం బాపురావ్, భారత చైతన్య యువజన పార్టీ తరపున ఆడె సునిల్‌కుమార్, ధ ర్మ సమాజ్ పార్టీ తరపున ఉయికే ఉమేశ్, రాష్ట్రీయ జనక్రాంతి పార్టీ తరపున హీరాజీ, గోడువాన గణతంత్ర పార్టీ తరపున నైతం బాదు, స్వతంత్రులుగా జాదవ్ భోజ్యానాయక్, తొడసం ధనలక్ష్మి బరిలో మిగిలినట్లు వివరించారు.

### ముథోల్‌లో 14 మంది..

ముథోల్, నవంబర్, 15 : ముథోల్ నియోజకవర్గ ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కోమల్ రెడ్డి తెలిపారు. మొత్తంగా 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ఆరుగురు ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. స్వతంత్ర అభ్యర్థులు నల్ల రవికుమార్, మహ్మద్ హుస్సేన్, విజయ్ కుమార్ రెడ్డి, బెజ్జంకి ముత్యం రెడ్డి, పెద్దోల్ల వీరేశం, యువ తులసి పార్టీ అభ్యర్థి ప్రమోద్ రెడ్డి తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు వివరించారు.

## నగదు సీజ్..

ఎదులాపురం, నవంబర్ 15 : జైనథ్ మండలం పిప్పర్‌వాడ టోల్ ప్లాజా వద్ద మంగళవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఇద్దరి నుంచి రూ.7,97,000 సీజ్ చేసినట్లు సీసీఎస్ సీఐ డీ సాయినాథ్ తెలిపారు. షేక్ షాకూర్ వద్ద రూ.6,27,000, జఫర్‌ఖాన్ వద్ద రూ.1,70 లక్షలకు సంబంధించిన ఆధారాలు చూపనందున స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జైనథ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ నరేశ్ తెలిపారు.

అలాగే నేతాజీచౌక్ వద్ద పోలీసుల తనిఖీలో జివానీ ట్రేడర్స్ యజమాని రహీం వద్ద రూ.1,41,440, అలాగే బ్రాహ్మణవాడకు చెందిన అనూఫ్‌పాండే వద్ద రూ.1,16,761 వన్‌టౌన్ సీఐ కే సత్యనారాయణ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# యువత చూపు.. బీఆర్ఎస్ వైపు

- గులాబీ పార్టీలో భారీగా చేరుతున్న యువత
- బీజేపీ విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీ
- బీఆర్ఎస్‌తోనే తమ భవిష్యత్తు
- మొదటిసారి కేసీఆర్‌కు ఓటు వేస్తామని స్పష్టం



ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు(ఫైల్)

ఆదిలాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో యువతను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. సమైక్య పాలనలో యువకులు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలకు నోచుకోలేదు. ప్రతిభ ఉన్న ఉన్నత చదువులు చదువుకోలేక, ఉద్యోగాలు సాధించలేక కూలీ, ప్రైవేట్ కంపెనీల్లో చిరు ఉద్యోగాలు చేయాల్సి వచ్చింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం యువత బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నది. కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా పీజీ వరకు చదువుకునే అవకాశాలను కల్పిస్తున్నది. డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఇతర డిప్లమా కోర్సులు, వ్యవసాయ కళాశాలలు, మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసి వారు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రోత్సాహం అందిస్తున్నది. యువత స్వయం ఉపాధి పొందేలా స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నది. ఉన్నత చదువుల కోసం విదేశాలకు పోయే వారికి విదేశీ విద్యానిధి పథకంలో భాగంగా ఒక్కొక్కరికి రూ.20 లక్షల సాయం అందిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ఆధ్వర్యంలో యువకులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకోవడానికి అవసరమైన ఆర్థిక సాయం అందజేస్తున్నది. ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ స్టడీ సర్కిళ్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి ఉచిత శిక్షణ, స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నది. సర్కారు అందిస్తున్న సాయంతో విద్యార్థులు గ్రామీణ, పట్టణ ఉన్నత విద్యను అభ్యసిస్తూ, ఉద్యోగాలు సాధించి ఉపాధి పొందుతున్నారు.

### బీఆర్ఎస్‌తోనే బంగారు భవిష్యత్..

రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలో రావడానికి యువత తమ సహకారం అందిస్తున్నారు. పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా గులాబీ పార్టీలో చేరుతున్నారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లోని అభ్యర్థులు ఎమ్మెల్యే జోగు రామన్న, జాదవ్ అనిల్ సమక్షంలో వేలాది మంది యువకులు గులాబీ కండువా కప్పుకున్నారు. పది సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ఎంతగానో ప్రయోజనం చేకూర్చాయని యువకులు అంటున్నారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తమను పట్టించుకోలేదని, బీజేపీ నాయకులు విద్వేషాలను రెచ్చగొట్టి యువతను వాడుకోవడం తప్ప వారు ఏమి చేయరని యువకులు అంటున్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేస్తామని చెబుతున్నారు. తమ మొదటి ఓటు బీఆర్ఎస్‌కు వేస్తామని ఓటరు జాబితాలో కొత్తగా తమ పేర్లు నమోదు చేసుకున్న యువకులు అంటున్నారు.

### విద్యార్థులకు బంగారు భవిష్యత్..



విద్యార్థుల చదువులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. రెసిడెన్షియల్ స్కూళ్లలో ఐదో తరగతిలో ప్రవేశం పొంది డిగ్రీ వరకు ఉచితంగా చదువుకునే అవకాశాలు లభిస్తున్నాయి. ఇంటర్‌లో ఎంసెట్, ఐఐటీ- జేఈఈ, నీట్ కోచింగ్‌లు ఇస్తున్నారు. దీంతో ప్రతిభగల విద్యార్థులు తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకునే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలల్లో ఉద్యోగావకాశాలు బాగా ఉన్న కోర్సులు ప్రవేశపెట్టి యువకులకు తొందరగా ఉపాధి కల్పిస్తుంది. **- రోషన్, ఆదిలాబాద్**

### మూడోసారి బీఆర్ఎస్సే



మా కాలనీలో నానీ యూత్ సభ్యులు 100 మంది ఉన్నారు. మేము పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. పదేళ్లుగా మా కాలనీ ఎంతో అభివృద్ధి చెందింది. ఆదిలాబాద్‌లో డిగ్రీతో పాటు పీజీ ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. పీజీలో మంచి కోర్సులు ప్రవేశపెట్టారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ కళాశాల్లో కార్పొరేట్ కాలేజీల మాదిరి ఇంగ్లిష్ మీడియం విద్యాబోధన, భోజనం, క్రీడలు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నది. యూత్ ట్రేనింగ్ సెంటర్‌లో కంప్యూటర్, ఇతర కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. దీంతో యువతకు ఉపాధి లభిస్తుంది. కేసీఆర్‌ను మూడోసారి అధికారంలో నిలబెడుతాం. **- నానీ, కేఆర్‌కే కాలనీ, ఆదిలాబాద్**

### ఉన్న ఊర్లలోనే ఉన్నత చదువులు



గత ప్రభుత్వాల హయాంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యను అభ్యసించే అవకాశం ఉండేది. ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. పేద విద్యార్థులు ఆర్థిక సమస్యలతో మధ్యలోనే చదువు మానేసేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం డిగ్రీ, పీజీ, డిప్లమా, ఇతర కోర్సులు ఉన్న కళాశాలను ఏర్పాటు చేస్తున్నది. ఆదిలాబాద్‌లో వ్యవసాయ కళాశాల, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలు మంజూరయ్యాయి. దీంతో జిల్లా విద్యార్థులు సొంత ప్రాంతంలో ఉన్నత విద్య చదువుకునే అవకాశం లభించింది. **- చంద్రశేఖర్, కేఆర్‌కే కాలనీ, ఆదిలాబాద్**

### యువతకు ఉపాధి మెరుగుపడింది



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. ఆదిలాబాద్‌కు రెండు ఐటీ కంపెనీలు వచ్చాయి. వీటిల్లో స్థానిక యువకులు 230 మంది మంచి వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా రూ.40 కోట్లతో ఐటీ టవర్ నిర్మిస్తున్నది. ఇందులో ప్రత్యేక్ష్యంగా, పరోక్షంగా ఐదు వేల మంది వరకు ఉపాధి దొరుకుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం కోసం పట్టణాలకు పోయి తక్కువ జీతంతో పనిచేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలో వచ్చేలా పని చేస్తాం. **- కృష్ణ, ఆదిలాబాద్**

# ఎన్నికల బరిలో 134 మంది

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా వచ్చిన నామినేషన్లు 211
- తిరస్కరించినవి 42, ఉప సంహరించుకున్నవి 35..

మంచిర్యాల, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలలో 134 మంది అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచారు. రికార్డు స్థాయిలో 211 మంది అభ్యర్థులు 330 నామినేషన్ సెట్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అందజేశారు. అత్యధికంగా చెన్నూర్ నియోజకవర్గంలో 30 మంది నామినేషన్లు వేశారు. ఆరుగురి నామినేషన్లను తిరస్కరించగా, 10 మంది ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో 14 మంది బరిలో నిలవనున్నారు. అత్యధికంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో 22 మంది పోటీలో ఉన్నారు. చెన్నూర్‌తో పాటు ముథోల్, మంచిర్యాలలో 14 మంది ఎన్నికల బరిలో ఉండనున్నారు. ఈ నెల 13వ తేదీన 211 bgdr అభ్యర్థుల్లో 42 మంది నామినేషన్లను అధికారులు తిరస్కరించగా, 35 మంది ఈ రోజు నామినేషన్లను విత్‌డ్రా చేసుకున్నారు.

| నియోజకవర్గం | నామినేషన్లు వేసిన అభ్యర్థులు | తిరస్కరించినవి | ఉపసంహరించుకున్నవి | బరిలో ఉన్నవారు |
|---|---|---|---|---|
| కాగజ్‌నగర్ | 21 | 05 | 04 | 12 |
| ఆసిఫాబాద్ | 15 | 03 | 01 | 11 |
| మంచిర్యాల | 21 | 03 | 04 | 14 |
| బెల్లంపల్లి | 25 | 09 | 03 | 13 |
| చెన్నూర్ | 30 | 06 | 10 | 14 |
| ఆదిలాబాద్ | 27 | 03 | 02 | 22 |
| బోథ్ | 14 | 02 | 02 | 10 |
| ఖానాపూర్ | 17 | 04 | 02 | 11 |
| ముథోల్ | 23 | 03 | 06 | 14 |
| నిర్మల్ | 18 | 04 | 01 | 13 |
| మొత్తం | 211 | 42 | 35 | 134 |